ABN ఆంధ్రజ్యోతి

# హైదరాబాద్ మెట్రో రైల్ జేఎండీగా శివేంద్రప్రతాప్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్(జేఎండీ)గా శివేంద్రప్రతాప్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు గురువారం ఆయన రసూల్‌పురాలోని మెట్రో భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా, గతంలో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసిన శివేంద్రప్రతాప్ బదిలీపై హెచ్ఎంఆర్ఎల్‌కు వచ్చారు.



మెట్రో ఎండీ సర్ఫరాజ్ అహ్మాద్‌ను కలిసిన జేఎండీ శివేంద్రప్రతాప్

08/04/2024 | Hyderabad Main_I | Page : 5
Source : https://epaper.andhrajyothy.com